## రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి

### -మరో విద్యార్థికి గాయాలు

**మేడ్చల్, ఆగస్టు 18, ప్రభాతవార్త :** వనపర్తికి చెందిన క్రాంతి చంద్ర, కరీంనగర్‌కు అద్వైత్‌లు మేడ్చల్ సమీపంలోని సీఎంఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో మూడవ సంవత్సరం చదువుకుంటూ మేడ్చల్ ప్రాంతంలోనికీర్తిరెడ్డి హాస్టల్‌లో ఉంటున్నారు. కాగా బుధవారం రాత్రి కొంపల్లిలో జరిగిన పుట్టిన రోజు వేడుకలకు వెళ్లి బైక్ మీద తిరిగి వస్తుండగా మేడ్చల్ సమీపంలోని పారిశ్రామిక వాడ వద్ద44వ జాతీయ రహదారిపై డీసీఎం వ్యాన్ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో క్రాంతి చంద్ర అక్కడిక్కడే మృతి చెందాడు. మరో విద్యార్థి అద్వైత్‌కు తీవ్ర గాయాలు కాగ అతనికి చికిత్స నిమిత్తం నగరంలోని యశోద ఆస్పత్రికి తరలించారు. సమాచారం తెలుసుకున్నపోలీసులు మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం మేడ్చల్ ప్రభుత్వ ఆస్పత్రిలోని మార్చురీకి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని మేడ్చల్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

## హనుమాన్ చౌట్రీ దుకాణ సముదాయం సీజ్



దుకాణాలను సీజ్ చేస్తున్న అధికారులు.



హనుమాన్ చౌట్రీ దుకాణ సముదాయం

**తాండూరు, ఆగస్టు 18, ప్రభాతవార్త :** తాండూరు పట్టణం దేవాదాయ శాఖ పరిధిలోని హనుమాన్ చౌట్రీ దుకాణ సముదాయాన్ని అధికారులు సీజ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా దుకాణాలను కొనసాగిస్తున్నారని దేవాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు గురువారం ఆ శాఖ జిల్లా ఇన్‌స్పెక్టర్ ముధుబాబు ఆద్వర్యంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిధిలోని 15మంది ఈఓల బృదంతో కలిసి హనుమాన్ చౌట్రీలోని సుమారు 12 దుకాణాలతో పాటు పైభాగంలో ఉన్న 9గదులను సీజ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్‌స్పెక్టర్ మధుబాబు మాట్లాడుతూ.. సముదాయం నుండి గత ఏడాదిన్నర కాలంగా సుమారు రూ. 2లక్షల34వేల వరకు బకాయిలు చెల్లించాల్సి ఉందని పేర్కొన్నారు. దేవాదాయ శాఖ నుండి ఎలాంటి అనుమతులు లేకుండా కొందరు అక్రమంగా దుకాణాలలో కొనసాగుతున్నారని తెలిపారు. దుకాణ సముదాయాన్ని దేవాదాయ శాఖకు అప్పగించాలని నోటీసులు అందించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ విషయంపై ఎలాంటి స్పందన లేకపోవడండో దేవాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు సీజ్ చేయడం జరిగిందని వివరించారు. ఇకపై దుకాణాలను దేవాదాయ శాఖ ఆద్వర్యంలో ఓపెన్ టెండర్ ద్వార కేటాయించాలని కమిషనర్ ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. ఈ విషయంపై ఉన్నతాధికారులకు వివరిస్తామని అన్నారు. అన్నతాధికారుల ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓలు శేఖర్‌గౌడ్, తాడెం నరేందర్ తదితరులు పాల్గొన్నారు. మరోవైపు తమకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే దేవాదాయ శాఖ అధికారులు తమ దుకాణాలను సీజ్ చేశారని ఆరోపించారు. దేవాదాయ శాఖ అధికారులకు దుకాణాల అద్దె చెల్లిస్తూ వస్తున్నామని తెలిపారు. గత ఏడాది క్రితం కూడ అధికారులు దుకాణాల అద్దె బకాయి చెల్లించాలని ఒత్తిడి తీసుకువస్తే రూ. 7.24లక్షలు ఏకకాలంలో చెల్లించడం జరిగిందని గుర్తు చేశారు. అప్పుడే అధికారులు తమకు హనుమాన్ చౌట్రీ సముదాయంలో అక్రమంగా ఉంటున్నారని ఎందుకు చెప్పలేదని, రూ.7.24లక్షలు ఎందుకు వసూలు చేశారని ప్రశ్నించారు. కావాలనే ఈ విషయంలో కొందరు రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంపై ఉన్నతాధికారులకు విన్నవిస్తామని తెలిపారు.

# సర్దార్ సర్వాయి పాపన్న ఆశయ సాధనకు కృషి చేయాలి



.మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన సర్దార్ సర్వాయి పాపన్న జయంతి సందర్భంగ నివాళులు అర్పించిన జిల్లా అదనపు కలెక్టర్లు నర్సింహ్మారెడ్డి, జాన్ శ్యాంసన్, జిల్లా అధికారులు



సర్దార్ పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పిస్తున్న బీసీ కమీషన్ సభ్యులు శుభప్రద్‌పటేల్, ఎమ్మెల్యే ఆనంద్

### మేడ్చల్ జిల్లాలో

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 18, ప్రభాతవార్త :** సర్దార్ సర్వాయి పాపన్న గొప్ప ఉద్యమకారుడు అని గోల్కొండ కోటను జయించిన గొప్ప వ్యక్తి అని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడినడ పేర్కొన్నారు. గురువారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో సర్దార్ సర్వాయి పాపన్న 372వ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి వారు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగ నర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ పోరాటంలో అప్పట్లో ఉద్యమాన్ని చేసిన వీరుడు సర్దార్ పాపన్న అని అన్నారు. గోల్కొండ కోటను జయించి ఎంతో ధైర్యసాహసాలు ప్రదర్శించారని ఆయన ప్రతి ఒక్కరు స్ఫూర్తిగ తీసుకోవాలని అన్నారు. ఉద్యమాల పురిటిగడ్డలో పోరాటాలు చేసిన మహానీయుడు సర్దార్ సర్వాయి పాపన్న అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ జాన్‌శ్యాంసన్, డిఆర్‌ఓ లింగ్యానాయక్, జిల్లా బిసి సంక్షేమ అధికారి ఝాన్సీరాణి, కలెక్టరేట్ ఎఓ వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### వికారాబాద్ జిల్లాలో

**వికారాబాద్, ఆగష్టు 18, ప్రభాతవార్త :** సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని బీసీ కమీషన్ సభ్యులు ఎన్.శుభప్రద్‌పటేల్, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. గురువారం కలెక్టర్ కార్లాయయంలోని సమావేశ మందిరంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 372వ జయంతి ఉత్సవాలను బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్యతిథులుగా హాజరై ప్రసంగించారు. దొరలు, భూస్వాములు, మొగలు సామ్రాజ్య వాదులను ఎదుర్కోవడానికి స్వంత సైన్యాన్ని ఏరానపటు చేసుకుని గోల్కొండ ఖిల్లాను స్వాధీనము చేసుకున్న ధీరుడని కొనియాడారు. పాపన్న అన్ని కులాలు, మతాలకు అతీతంగా పని చేశారన్నారు. ఇట్టి సమావేశం గౌడలకే కాకుండా అన్ని కులాల వారు భాగస్వామ్యం ఉండాలన్నారు. జిల్లా కేంద్రంలో పాపన్నగౌడ్ విగ్రహ ఏర్పాటుకు స్థల సేకరణ చేయనున్నట్లు తెలిపారు. గతంలో ఈత, తాటి చెట్లకు పన్నులు విధించేవారని, తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక పన్ను తొలగించడం జరిగిందన్నారు. నగరంలో సైతం కల్లు కంపౌండులు ఏర్పాటు చేసి గౌడలకు ఉపాధి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమశాఖ అధికారి ఉపేందర్, సహాయ సంక్షేమ అధికారి భీంరాజు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మురళి కృష్ణగౌడ్, గౌడ సంఘం అద్యక్షులు మల్లికార్జున్‌గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి వెంకటయ్యగౌడ్, న్యావాది ఆనంద్‌గౌడ్, విజయేందర్‌గౌడ్, సుధాకర్, పాండు, సురేశ్‌గౌడ్, బుచ్చిబాబుగౌడ్ తదితరులు ఉన్నారు.

## ఏ నిమిషానికి ఏమి జరుగునో..

### -చేగూరు హైస్కూలో శిథిలావస్థకు చెరిన ట్యాంకు

**నందిగామ ఆగస్టు18,ప్రభాతవార్త :** నందిగామ మండలంలోని చేగూరు హై స్కూల్ మైదానంలో ఉన్న మంచినీటి ఓవర్ హెడ్ ట్యాంకు శిథిలావస్థకు చెరి ప్రమా దకరంగా మారింది. ట్యాంకుపై నుండి సిమెంట్ పెచ్చులుడి,ఇనుప ఊచలు తెలి ప్రమాదకరంగా మారి ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకోస్తుందోనని అనుక్షణం ఉపాధ్యాయులు,విద్యార్థులు తీవ్ర భయాం దోళనకు గురవుతున్నారు. ప్రమాదం జరగక ముందే ప్రజాప్రతినిధులు, అధికా రులు ప్రత్యేక చొరవ తీసుకొని సత్వర చర్యలు తీసుకో వాలని విద్యార్థుల తల్లి దండ్రులు ఉపాధ్యాయులు,విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



చేగూరులో ప్రమాదకరంగా మారిన మంచినీటి ఓవర్ హెడ్ ట్యాంక్

## ఉత్సాహంగా గిరిజనుల తీజ్



ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్‌సీనగర్‌లో బంజారాల తీజ్ ఉత్సవంలో పాల్గొన్న వరంగల్ సిటిపిఓ వెంకన్న, స్థానిక కౌన్సిలర్ రమాదేవి

**ఘట్‌కేసర్, ఆగష్టు 18, ప్రభాతవార్త:** గిరిజనుల సంస్కృతి, సాంప్రదాయాలకు తీజ్ ఉత్సవం ప్రతీకగా నిలుస్తుందని వరంగల్ మహానగర పట్టణ ప్రణాళిక అధికారి బానోత్ వెంకన్న అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్‌సీనగర్‌లో గురువారం గోర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గిరిజనుల తీజ్ ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రతిసంవత్సరం ఆషాఢ మాసంలో గిరిజనులు తీజ్ వేడుకలను నిర్వహిస్తూ తమ ఐక్యతను చాటుకున్నారు. 9 రోజుల పాటు జరిగే వేడుకల్లో భాగంగా పెళ్లి కాని యువతులు, బాలికలు వెదురు తట్టలో పుట్టమట్టిని తెచ్చి అందులో నవధాన్యాలను వేసి ఉపవాస దీక్షలు చేశారు. మొలకలు రావడంతో వివాహాలు జరగడంతో పాటు కోరుకున్న కోరికలు నెరవేరుతాయని విశ్వసిస్తారు. 9 రోజుల పాటు ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం మొక్కలకు నీరు పోసి పెంచుతారు. ఈసందర్భంగా తీజ్ ఉత్సవంలో యువతులు మొలకల తొట్టిలను నెత్తిన పెట్టుకొని ఊరేగింపుగా వెళ్లి స్థానిక రాయి కుంట చెరువులో నిమజ్జనం చేశారు. వరంగల్ సిటిపిఓ బానోత్ వెంకన్న, ఘట్‌కేసర్ మున్సిపల్ 2వ వార్డు కౌన్సిలర్ కొమ్మగోని రమాదేవిలు ముఖ్య అతిథులుగా విచ్చేసి తీజ్ ఉత్సవంలో పాల్గొని మాట్లాడారు. గిరిజనుల సంస్కృతిని కాపాడుకోవాల్సిన భాద్యత అందరిపై ఉందన్నారు. ఈసందర్భంగా గిరిజన మహిళలు చేసిన లంబాడి నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్‌రెడ్డి, బొక్క సంగీతా ప్రభాకర్‌రెడ్డి, డిఆర్ఎం.రవినాధ్, గోర్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఆర్.పురుషోత్తం నాయక్, ప్రధానకార్యదర్శి బి.నెహ్రూ నాయక్, కోశాధికారి బి.రాములునాయక్, సాంస్కృతిక కార్యదర్శి ఎం.మోతిలాల్ నాయక్, డిజి.నాయక్, ప్రేమ్‌దాస్‌నాయక్, బిక్కునాయక్, ఎల్.శంకర్‌జీనాయక్, లాలూనాయక్, శ్రీనునాయక్, ఓంలానాయక్, విరూనాయక్, రాజునాయక్, పవర్ చరణ్‌నాయక్, ద్రసునాయక్, రమేశ్, సంతోష్, 2వ వార్డు టిఆర్ఎస్ అధ్యక్షులు జనగామ యాదగిరిరావు, మాజీ వార్డుసభ్యురాలు విమల, శశికళ, పుష్ప తదితరులు పాల్గొన్నారు.



మొలకల తొట్టిలతో బాలికలు నిమజ్జనానికి వెళ్తున్న దృశ్యం

## మంత్రి సబితారెడ్డితో కొత్తగూడ గ్రామస్తులు భేటీ

**కందుకూరు, ఆగష్టు 18, ప్రభాతవార్త:** గ్రామాభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరుగు కొత్తగూడ సర్పంచ్ సాదమల్లారెడ్డి, రాష్ట్ర విద్యాశాఖ మాత్యులు పి సబితాఇంద్రారెడ్డినికలిసి విన్నవించారు. స్తానిక జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి, గ్రామ పెద్దలు బి మాదవరెడ్డి గ్రామ పంచాయతీ పాలకవర్గం సభ్యులతో కలిసి వెళ్లిన సర్పంచ్ గ్రామపంచాయతీ చిన్నదని మండల కేంద్రం సమీపంలో ఉన్నందున రోజు రోజు జనాబా పెరగడం నూతన కలనీలు ఏర్పాటు కావడం వలన ప్రజలు మౌళిక సదుపాయాలు లేక ఇబ్బందు పడుతున్నారన్నారు. ఆయా కాలనీలలో సిసి రోడ్లు, డ్రైనేజీ వ్యవస్త తాగునీటి అవుసరాలు ఉన్నాయని ఈ విషయాలను పరిశీలించి ప్రత్యేక నిధులు ఇచ్చి గ్రామాభివృద్ధికి తోడ్పాటు అందించాలని విన్నవించారు. ఈ సందర్భంగా మంత్రి సబితారెడ్డి సానుకూలంగా స్పందించిందని గ్రామాల అబివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనలో ముందుంటుందని పేర్కొన్నారని తెలిపారు. ఈవిషయంలో అదికారులతో పరిశీలన చేయించి సమస్యల పరిష్కారాని కృసిచేయడం జరుగుతుందని తెలిపినట్లు మల్లారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాదవరెడ్డి, నాయకులు బొక్క బాల్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, లోకేశ్వర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, దీక్షిత్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, సంజీవరెడ్డి, శేఖర్‌గౌడ్, కృష్ణగౌడ్, అంజయ్య, శేఖర్‌రెడ్డి, వేంకటేశ్వర్‌లు,పాల్గోన్నారు.



మంత్రి సబితారెడ్డికి వినతి పత్రం ఇస్తున్న కొత్తగూడ గ్రామస్తులు

# గణేష్ వేడుకలపై సిపి స్టీఫెన్ రవీంద్ర సమీక్ష

### -శాంతియుతంగా వేడుకలు జరుపుకోవాలి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త :** ఈనెల 31వ తేదీన ప్రారంభమై సెప్టెంబర్ 9వరకు కొనసాగే గణేష్ నిమజ్జనానికి సంబంధించిన భద్రత ఏర్పాట్లపై గురువారం సైబరాబాద్ పోలీస్ కమీషనర్ స్టీఫెన్ రవీంద్ర ఐపీఎస్, జాయింట్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి ఐపీఎస్, ట్రాఫిక్ డీసీపీ టి.శ్రీనివాస్‌రావు ఐపీఎస్, లాఅండ్ అర్డర్ డీసీపీలు ఇతర అధికారులతో కలిసి ఇన్ఫోసిస్ ఆడిటోరియంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో సీపీ మాట్లాడుతూ.... ఇప్పటి వరకు జరిగిన అన్ని మతాలకు చెందిన అన్ని పండుగలు, వేడుకలు ఇతర కార్యక్రమాలు సాఫీగా జారిగాయన్నారు. గణేష్ వేడుకలను కూడా ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా నిర్వహించాలన్నారు. ఈసంవత్సరంలో జరుపుకునే అతిపెద్దదైన గణేష్ వేడుకలను ఇన్సిడెంట్ ఫ్రీగా ఘనంగా జరుపుకోవాలన్నారు. గణేష్ విగ్రహాల ప్రతిష్టాపన విషయంలో నిర్వాహకులతో అందరూ ఇన్సెక్టర్ ముందుగానే సమావేశమై ఏర్పాట్లపై సమీక్షించాలన్నారు. గణేష్ వేడుకల్లో శాంతిభద్రతల్లో ఎక్కడ సమస్యన్ని రానివ్వవద్దని,ఈవిషయంలో అందరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు. గణేష్ నిమజ్జనం మొదలుకుని అంతా ముందుగా ప్రణాళిక ప్రకారం జరగాలని ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలన్నారు.

అదే సమయంలో ఆయా ప్రాంతాల్లోని పౌరవిభాగాలతో సమన్వయం చేసుకోవాలన్నారు. సైబరాబాద్ పోలీస్ అధికారులు, జీహెచ్ఎంసీ, టీఎస్ఎస్పీడీసీఎల్, ఆర్అండ్‌బీ, ట్రాన్స్ కో, ట్రాన్స్ పోర్ట్, ఇరిగేషన్, ఫైర్ సర్వీసెస్, హెల్త్ డిపార్ట్‌మెంట్ తదితర శాఖల అధికారులు, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులకు ప్రజలు మీడియాకు, గణేష్ మండల నిర్వాహకులతో కలిసి సమన వ్యయం చేసుకుంటూ శాంతియుతంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలను జరుపు కునేలా చూడాలన్నారు. ఈసమావేశంలో సైబరాబాద్ జాయింట్ సిపి అవినాష్ మహంతి, ట్రాఫిక్ డీసీపీ శ్రీనివాస్‌రావు, మాదాపూర్ డీసీపీ శిల్పవల్లి, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీపీ స్టీఫెన్ రవీంద్ర ఐపీఎస్

## త్వరలోనే రోడ్ల పనులు ప్రారంభిస్తాం : మంత్రి సబితారెడ్డి

**మహేశ్వరం, ఆగస్టు 18, ప్రభాతవార్త :** మహేశ్వరం మండలంలో అన్ని ప్రధాన రహదారులకు ప్రాధాన్యత ఇచ్చి కోట్లాది నిధులు మంజూరు చేయించారని త్వరలో అన్ని రోడ్ల పనులు ప్రారంభిస్తామని, ప్రయాణికుల రాకపోకలకు ఎలాంటి అంతరాయం జరగకుండా త్వరితగతిన రోడ్డు విస్తరణ జరుగుతుందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. గురువారం మహేశ్వరం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ కె.రఘుమారెడ్డి అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సబితాఇంద్రారెడ్డి మాట్లాడుతూ.... మహేశ్వరం ఆసుపత్రిలో త్వరలో మెరుగైన వైద్యసదుపాయాలు అందుబాటులో డాక్టర్లు ఉంటారని, త్వరలో సివిల్ ఆసుపత్రిలో మార్చురీ, పోస్టుమార్టం కేంద్రం ఆక్సిజన్ ప్లాంటు ప్రజలకు అందుబాటులోకి వస్తాయన్నారు. వ్యవసాయశాఖ సమీక్షపై సభ్యులు సుదర్శన్‌యాదవ్, సర్పంచులు చంద్రయ్య, బి.శ్రీశైలం, బుగ్గని శంకర్‌లు మాట్లాడుతూ.... మండలంలోని పశువైద్యశాలలో మందుల కొరత ఎక్కువగా ఉందని, అధికారులను అడిగితే నిధుల కొరత వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మంత్రి దృష్టికి తెచ్చారు. స్పందించిన మంత్రి మాట్లాడుతూ.... మందుల కొరత ఉంటే పశువైద్యాధికారులు ఉన్నతాధికారులకు నివేధికలు ఇవ్వాలని ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్య పరిష్కరిస్తుందని హామీ ఇచ్చారు. మహేశ్వరం మండలంలో బెల్టు షాపులు విచ్చలవిడిగా పెరిగి పొద్దుపోడువకముందే గ్రామాల్లో మద్యపాణప్రియులు విచ్చలవిడిగా తాగి కుటుంబ సభ్యులను హింస్తున్నారని వారి ఆగడాలు భరించలేక మహిళలు కిరోసిన్ పోసుకుని అంటుపెట్టుకున్నారని పోరండ్ల సర్పంచ్ శకుంతల, చిన్నతుప్ర సర్పంచ్ రఘుపతి మంత్రి దృష్టికి తెచ్చారు. ఈ విషయంపై మంత్రి ఎక్సైజ్ అధికారులను హెచ్చరించారు. బెల్టు షాపులపై ఎవరు ఫిర్యాదు చేసిన వెంటనే చర్యలు తీసుకుని కేసులు నమోదు చేయాలని ఆదేశించారు.గ్రామపంచాయతీల్లో నల్లా బిల్లలు వసూలు చేస్తున్నట్లు అమీర్‌పేట్ సర్పంచ్ శ్రీశైలం సభ దృష్టికి తెవ్వడంతో మంత్రి మాట్లాడుతూ.... మిషన్ భగీరథ నీటి సరఫరాకు ఎలాంటి నీటి బిల్లులు వసూలు చేయడానికి వీలులేదని నల్లా బిల్లులు వసూలు చేస్తే సర్పంచ్‌లు బంఆధ్యత వహించవల్సి వస్తుందని హెచ్చరించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిపై జరిగిన అంశంపై మండలంలో ఇప్పటి వరకు లేఅవుట్ల ద్వారా 10శాతం భూములు గ్రామ పంచాయతీలకు రిజర్వేషన్ చేయాలి్స ఉండగా ఇప్పటి వరకు 50శాతం మాత్రమే పూర్తయిందని రియల్టర్లు, యాజమానులు అందుబాటులో లేకపోవడంతో జీపీలకు రిజిస్ట్రేషన్ చేయడం లేదని ఎంపీవో రవీందర్‌రెడ్డి సభదృష్టికి తేగా మంత్రి మాట్లాడుతూ...అందుబాటులోకి రాని యజమానులు చేసిన వెంచర్లలో 10శాతం భూమిని గ్రామపంచాయతీలు స్వాదీనం చేసుకుని మొక్కలు నాటాలని, చుట్టు పెన్సింగ్ వేయాలని అధికారులను ఆదేశించారు.

ఈకార్యక్రమంలో ఎంపీపీ రఘుమారెడ్డి, వైస్ ఎంపీ పీ సునితాఅంధ్యానాయక్, మంచెపాండుయాదవ్, సురసాని సురేందర్‌రెడ్డి, తహసీల్దార్ ఆర్పీ జ్యోతి, నర్సింలు, ఎంఈవో కృష్ణ, ఎంపీవో రవీందర్‌రెడ్డి, సర్పంచ్‌లు చంద్రయ్య, సాలి వీరానాయక్, ఎం.రాజునాయక్ తదితరులు ఉన్నారు.




మండల సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న విద్యాశాఖ మంత్రి

## యువత క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలి

### -చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పిలుపు



పామెన గ్రామంలో క్రీడా పోటీల్లో గెలుపోందిన విజేతలకు బహుమతులను అందజేస్తున్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

**చేవెళ్ల, ఆగస్టు 18, ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాల్లోని యువత క్రీడా స్ఫూర్తిని పెంపోందించుకోవాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పిలుపునిచ్చారు. గురువారం చేవెళ్ల మండలం పామెన గ్రామంలో క్రీడా మైదానంలో ఫ్రీడం కప్ అటల పోటీలు నిర్వహించారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ముఖ్యఅతిథిగా పాల్గోని క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ...గ్రామీణ ప్రాంతాల్లోని యువత క్రీడలపై ఆసక్తి కనబర్చి జిల్లా,రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తీసుకురావాలన్నారు. ప్రతి గ్రామంలో ఎకరం స్థలంలో క్రీడా మైదానాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామాల్లోని యువతను వాలీబాల్, కోఖో,కబడ్డీ,క్రికెట్,షాట్ ఫుట్, లాంగ్ జంప్ తదితర పోటీలు అడుకోవాలన్నారు. ఖోఖోలో మొదటి బహుమతి గుండాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు, రెండవ బహుమతి చేవెళ్ల జిల్లా పరిషత్‌బాలికల పాఠశాల విద్యార్దినులు, కబడ్డీలో మొదటి బహుమతి చేవెళ్ల శ్రీ సత్యసాయి గ్రామర్ హైస్కూల్, రెండవ బహుమతి గుండాల జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు, వాలీబాల్‌లో మొదటి బహుమతిని చన్‌వల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రెండవ బహుమతిని చేవెళ్ల శ్రీ సత్యసాయి గ్రామర్ హైస్కూల్ విద్యార్థినులకు షీల్డ్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో అర్డిఓ వేణుమాదవరావు, ఎంపిడిఓ రాజ్‌కుమార్,ఎంఇఓ అక్బర్, ఎంపిఓ విఠలేశ్వర్, జడ్‌పిటిసి మర్పల్లి మాలతీ క్రిష్ణారెడ్డి,మార్కెట్ కమిటి చైర్మన్ శశిలీల, పామెన సర్పంచ్ మల్లారెడ్డి, టిఆర్ఎస్ మండల శాఖ అద్యక్షుడు ప్రభాకర్, మండల యూత్ అద్యక్షుడు శేఖర్, టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు మిట్ట వెంకటరంగారెడ్డి జిల్లా సివిల్ సప్లై డైరెక్టర్ రవీందర్, అబ్దుల్ ఘని,నాగర్జునరెడ్డి, నాయకులు రాములు తదితరులు పాల్గోన్నారు.

## టిఆర్ఎస్‌కు ఎంపిపి సుదర్శన్‌రెడ్డి గుడ్‌బై

### -నేడు ఈటల సమక్షంలో బిజెపిలో చేరికకు సిద్ధం
### -అనుచరులతో కమలం గూటికి..

**ఘట్‌కేసర్, ఆగష్టు 18, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి అధికారపార్టీకి గుడ్‌బై చెప్పారు. మేడ్చల్ జిల్లా ఎంపిపిల ఫోరం అధ్యక్షులుగా ఉన్న ఆయన ఎంపిటిసిలకు నిధులు రాకపోవడంపై గత కొంతకాలంగా తన నిరసనను కొనసాగిస్తున్నారు. మంత్రులకు, అధికారులకు విజ్ఞప్తి చేసినా నిధులు మంజూరు కాకపోగా స్థానిక సంస్థలపై ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరికి నిరసనగా ఆయన టిఆర్ఎస్ పార్టీని వీడారు. తన అనుచరులు, అభిమానులతో చర్చించుకొని బిజెపిలో చేరాలని నిర్ణయించుకున్నారు. ఈమేరకు హుజురాబాద్ ఎమ్మెల్యే-బిజెపిలో చేరికల కమిటీ అధ్యక్షులు ఈటల రాజేందర్‌ను కలిసి ఆపార్టీలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కొందరు స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు బిజెపిలో చేరుతుండటంతో రాజేందర్ గురువారం ఎంపిపిని కమలం పార్టీలోకి ఆహ్వానించారు. ఎంపిపి సుదర్శన్‌రెడ్డి పలువురు ప్రజాప్రతినిధులు, టిఆర్ఎస్ నాయకులు, అనుచరులతో కలిసి ఈనెల 19న మేడ్చల్ సమీపంలోని ఈటల రాజేందర్ నివాసంలో ఆయన సమక్షంలో బిజెపిలో చేరనున్నట్లు తెలిపారు.

## విఆర్ఎల సమస్యలు పరిష్కరించాలి : సిపిఐ

**దౌల్తాబాద్,ఆగస్టు 18,ప్రభాతవార్త:** విఆర్ఏల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని దౌల్తాబాద్ మండల సీపీఐ కార్యదర్శి మూతులరాజు అన్నారు.గురువారం వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండలంలో తహసీల్దార్ కార్యాలయం ముందు గత 25రోజులుగా నిరవధిక దీక్ష చేస్తున్న విఆర్ఏలకు మద్దతు తెలిపారు.ఈ సంధర్భంగా సీపీఐ మండల కార్యదర్శి మూతుల రాజు మాట్లాడుతూ... ముఖ్యమంత్రి కేసీఆర్ గత అసెంబ్లీ సాక్షిగా అమలు చేస్తానన హామీలను తక్షణమే అమలు చేయాలని లేనిపక్షంలో రాష్ట్ర వ్యప్తంగా ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి ఎండి.ముస్తఫా,సీపీఐ నాయకులు ఎండి.ఖలీల్,విఆర్ఏ సంఘం అధ్యక్షుడు బుగ్గప్ప,మండల విఆర్ఏలు పాల్గోన్నారు.

## విద్యార్థులకు బూస్టర్ డోస్ వ్యాక్సినేషన్



శామీర్‌పేటలోని మహిళా గురుకుల డిగ్రీ కళాశాలలో విద్యార్థినిలకు బూస్టర్ కోవిడ్ వ్యాక్సినేషన్ డోస్ కార్యక్రమం జరిగిన దృశ్యం

**శామీర్‌పేట, ఆగస్టు 18, ప్రభాతవార్త**
శామీర్‌పేటలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల (జగద్గిరిగుట్ట)లో డిగ్రీ చదువుతున్న విద్యార్థినిలకు స్థానిక ఆరోగ్యకేంద్రం నుంచి వైద్య బృందం విచ్చేసి బూస్టర్ కోవిడ్ వ్యాక్సినేషన్ డోస్ ఇవ్వటం జరిగింది. గురువారం శామీర్‌పేటలోని మహిళా గురుకుల డిగ్రీ కళాశాల లో 314మంది విద్యార్థినిలకు బూస్టర్ వ్యాక్సిన్ డోస్ వేయటం జరిగింది. విద్యార్థులందరికి బూస్టర్ డోస్ ఇవ్వటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇ ఫ్రత్, డాక్టర్ భాగ్యలక్ష్మి, డాక్టర్ పి.మనుపప్పన్, స్టాఫ్‌నర్సులు లలిత, స్వరూప,ఆశవర్కర్లు మమత, విద్యార్థినిలు జ్యోతి, వైష్ణవి, సింధు, సుజాత పలువురు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినట్లు ప్రిన్సిపల్ పేర్కొన్నారు.

### స్వతంత్ర భారత వజ్రోత్సవాల భాగంగా క్రీడాపోటీలు



అలియాబాద్‌లో క్రీడాపోటీలు నిర్వహించిన గ్రామ సర్పంచు జి.కుమార్‌యాదవ్,పాల్గొన్న తదితరులు

**శామీర్‌పేట, ఆగస్టు 18, ప్రభాతవార్త**
స్వతంత్ర భారత వజ్రోత్సవాలను పురస్కరించుకుని అలియాబాద్ గ్రామంలో క్రీడాపోటీలు నిర్వహించారు. గురువారం శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ గ్రామంలో గ్రామ సర్పంచు జి.కుమార్‌యాదవ్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచు, పలువురు వార్డుసభ్యులు, గ్రామ యువకులు పాల్గొన్నారు.

### ఘణాపూర్‌లో ఘనంగా సర్దార్ పాపన్న జయంతి



ఘణాపూర్‌లో సర్దార్ పాపన్నకు నివాళులు అర్పిస్తున్న నాయకులు

**ఘట్‌కేసర్, ఆగస్టు 18, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మండలం ఘణాపూర్‌లో గురువారం సర్దార్ సర్వాయి పాపన్న 372వ జయంతిని నిర్వహించారు. గౌడ కల్లు గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు వేముల లక్ష్మయ్యగౌడ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పలువురు నాయకులు పాపన్న చిత్రపటానికి పూలమాళ వేసి కొబ్బరి కాయలు కొట్టి నివాళులు అర్పించారు. పాపన్న బహుజనుల రాజ్యాధికారం కోసం చేసిన పోరాటాలను కొనియాడారు. కుల వృత్తులను ఏకం చేసిన గొప్ప చక్రవర్తి పాపన్న అని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, మాజీ సర్పంచ్ నానావత్ రూప్‌సింగ్‌నాయక్, ఉపసర్పంచ్ వేముల పరమేశ్‌గౌడ్, మాజీ ఉపసర్పంచ్ వేముల సత్తయ్యగౌడ్, గౌడ సంఘం మాజీ అధ్యక్షులు తాటికొండ మల్లేశ్‌గౌడ్, మాజీ వార్డుసభ్యులు వేముల శంకర్‌గౌడ్, గుర్జకుంట నర్సింహ్మా, నాయకులు భాస్కర్‌గౌడ్, రాజుగౌడ్, గోవర్ధన్‌గౌడ్, కేశవనాథంగౌడ్, సుధాకర్‌గౌడ్, మహేశ్వర్‌గౌడ్, రమేశ్‌గౌడ్, రవీందర్‌గౌడ్, రాజుగౌడ్, హనుమంత్‌గౌడ్, అంజన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**..నేతాజీ సుబాష్‌చంద్రబోస్ వర్ధంతి..**
ఘణాపూర్ గ్రామకాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు వేముల రాజుగౌడ్ ఆధ్వర్యంలో గురువారం స్వాతంత్ర సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 77వ వర్ధంతిని నిర్వహించారు. మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్‌తో పాటు నాయకులు విచ్చేసి నేతాజీ చిత్రపటానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా దేశస్వాతంత్ర పోరాటంలో అజాద్‌హిందూపౌజ్ ద్వారా నేతాజీ అందించిన సేవలను కొనియాడారు.

### స్వతంత్ర భారత వజ్రోత్సవాలను పురస్కరించుకుని క్రీడాపోటీలు : జిల్లా అదనపు కలెక్టర్



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ గ్రౌండ్‌లో క్రీడాపోటీలను ప్రారంభించిన జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి, పాల్గొన్న అదనపు కలెక్టర్ శ్యాంసన్, పలువురు అధికారులు, సిబ్బంది

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 18, ప్రభాతవార్త**
స్వతంత్ర భారత వజ్రోత్సవాలను పురస్కరించుకుని జిల్లా యువజన,క్రీడల శాఖ ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ గ్రౌండ్‌లో క్రీడాపోటీలు నిర్వహించారు. గురువారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ గ్రౌండ్‌లో క్రీడాపోటీలను జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ గ్రౌండ్‌లో స్వతంత్ర భారత వజ్రోత్సవాలను క్రీడలను ప్రభుత్వ అధికారులకు, వివిధ శాఖల అధికారులకు, సిబ్బందికి క్రీడాపోటీలు నిర్వహించారు. వాలీబాల్, కబడ్డీ, త్రోబాల్, తగ్గిపర్, టెన్నికైట్, వంటి క్రీడా పోటీలు నిర్వహించారు. ఆయనతో పాటు ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ జాన్ శ్యాంసన్, డిఆర్ఓ లింగ్యానాయక్, డివైఎస్ఓ బలరామరావు, డిఇఓ, సెక్టోరియల్ ఆఫీసర్, స్థానిక ఇన్స్‌పెక్టర్ పోలీస్, ఎస్ఐలు, సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది,స్థానిక పిడి బి.యాదయ్య, పిఇటి ఎ. మనోహర్ క్రీడా పోటీలను నిర్వహించి న్యాయ నిర్ణేతలుగా వ్యవరించారు.




కలెక్టరేట్ గ్రౌండ్‌లో ఫ్రీడమ్ కప్ క్రీడాపోటీలు జరిగిన దృశ్యం

# బహుజనుల బంధువు సర్దార్ పాపన్న



.యంనంపేట్‌లో సర్దార్ పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన చైర్మన్ బి. కొండల్ రెడ్డి.



శామీర్‌పేటలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్‌కు ఘనంగా నివాళులు అర్పించిన పలువురు ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు



ఘట్‌కేసర్‌లో సర్దార్ పాపన్నగౌడ్ జయంతిని నిర్వహిస్తున్న దృశ్యం

**యంనంపేట్‌లో**
**ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 18, ప్రభాతవార్త:** బహుజన హక్కుల కోరకు పోరాడిన తెలంగాణ యోధుడు సర్దార్ పాపన్న గౌడ్‌యని చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ పరిధిలోని యంనంపేట్‌లో గురువారం సర్దార్ పాపన్న గౌడ్ 372 వ జయంతి సందర్భంగా కాంస్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ సర్దార్ పాపన్న గౌడ్ జయంతి వేడుకలను తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం రాష్ట్రంలోని బహుజనులకు దక్కిన గౌరవమని అన్నారు. పాపన్న గౌడ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న చైర్మన్ కొండల్ రెడ్డితో పాటు ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి, స్థానిక నాయకులు నర్రీ కాశయ్య, బొక్క బుచ్చిరెడ్డి, గండిపల్లి శేఖర్, పోలగోని ప్రభాకర్ గౌడ్, కుమార్ గౌడ్, కృష్ణ గౌడ్, రామకృష్ణచారి, ఆర్. పద్మ రావు ముదిరాజ్, సురేశ్, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

**శామీర్‌పేట మండలంలో**
**శామీర్‌పేట, ఆగస్టు 18, ప్రభాతవార్త :** దొరల ఆరాచకాలను, మొగలాయిల దౌర్జన్యాలను ఎదిరించి తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన గౌడ జాతి ముద్దు బిడ్డ తెలంగాణ తొలి రాజు బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్‌కు ప్రతి ఒక్కరు నివాళులు అర్పించాల్సిన అవసరం ఉందని శామీర్‌పేట మండల ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు పేర్కొన్నారు. గురువారం శామీర్‌పేటలోని వైఎస్ఆర్ చౌరస్తా వద్ద సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 372వ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి ఆమెతో పాటు పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు పార్టీలకు అతీతంగా పాల్గొని పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగ ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు మాట్లాడుతూ దొరల రాజ్యంలో బానిస బతుకులు బతుకుతున్న బడుగు బలహీన వర్గాలకు స్వేచ్ఛ స్వాతంత్ర్యాలను కలిగించిన మహనీయుడు అని ఆమెతో పాటు పలువురు నాయకులు కొనియాడారు. సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ పోరాట స్ఫూర్తి అందరికి ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట ఉమ్మడి మండల మాజీ ఎంపిపి పల్లె సీతారాములుగౌడ్, మజీద్‌పూర్ ఎంపిటిసి సభ్యులు ఎస్.అశోక్‌రెడ్డి, కీసరగుట్ట ఆలయకమిటీ ట్రస్ట్‌బోర్డు సభ్యులు మేడి భాస్కర్, వార్డుసభ్యులు శ్రీకాంత్‌గౌడ్, నవీన్‌ముదిరాజ్, నాయకులు రవీందర్, కెసిఆర్ సేవాదళం రాష్ట్ర కార్యదర్శి ఎండి అఫ్జల్‌ఖాన్, కార్మికసేవాసమితి బిసిసెల్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రమేశ్‌గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు వై.శంకర్‌గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎం.మహేందర్‌యాదవ్, టిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు దేశం శ్రీకాంత్‌గౌడ్, బిజెపి మండల కార్యదర్శి సాయినాథ్‌గౌడ్, గ్రామ బిజెపి అధ్యక్షులు బోయిని రాజు, బోయిని రఘు, శివ, అజీమ్, నిసార్ అహ్మద్, టిఆర్ఎస్ మండల నాయకులు వంగ వెంకట్‌రెడ్డి, నాయకులు గాజుల సత్యనారాయణ, తుంకి బిక్షపతి, గౌడ సంఘం సభ్యులు బత్తిని కృష్ణగౌడ్, వెంకటేశ్‌గౌడ్, అంజనేయులుగౌడ్, బాలకృష్ణగౌడ్, నరేశ్‌గౌడ్, సత్యస్వామిగౌడ్, శోభన్‌గౌడ్, వెంకటేశ్, శేఖర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

**ఘట్‌కేసర్ మండలంలో**
**ఘట్‌కేసర్, ఆగస్టు 18, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ పట్టణంలోని గౌడ కమ్యూనిటీ హాలులో గురువారం సర్దార్ సర్వాయి పాపన్న 372వ జయంతిని నిర్వహించారు. ఈసందర్భంగా పాపన్న చిత్రపటానికి, విగ్రహానికి గౌడ సంఘం నాయకులు పూలమాళ వేసి ఘనంగా నివాళులు అర్పించారు. బహుజనుల రాజ్యాధికారం కోసం పాపన్న మొగలాయి చ క్రవర్తులను ఎదురించి గొల్కొండ, భువనగిరి కోటలను పాలించాడని నాయకులు కొనియాడారు. అనంతరం హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగిన పాపన్న అధికారిక జయంతి వేడుకల్లో నాయకులు పాల్గొని వచ్చారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిపి బండారి శ్రీనివాస్‌గౌడ్, సొసైటీ మాజీ చైర్మన్ సార శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్ బండారి అంజనేయులుగౌడ్, కీసరగుట్ట డైరెక్టర్ మెరుగు నరేశ్‌గౌడ్, సంఘం నాయకులు అబ్బగోని బాలక్రిష్ణగౌడ్, బండ్లగూడెం కిషోర్‌గౌడ్, లగ్గోని రమేశ్‌గౌడ్, దేశం మల్లేశ్‌గౌడ్, అబ్బగోని నాగరాజుగౌడ్, బీగూడెం పాండుగౌడ్, సార మురళీగౌడ్, మధుగౌడ్, నంబియార్‌గౌడ్, వెంకటేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధిని పెంపొందించుకోవాలి : ఎమ్మెల్యే

**కొత్తూర్, ఆగస్టు 18, ప్రభాతవార్త :**
కొత్తూర్ పురపాలిక పరిధిలోని చేగూర్ ఎక్స్ రోడ్డు తిమ్మాపూర్‌లో నూతన శ్రీరాందేవ్ హార్డ్‌వేర్ షాపును ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ప్రారంభించారు. ఈకార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ షాద్‌నగర్ నియోజకవర్గం ఇంచార్జీ వీర్లపల్లి శంకర్ పాల్గొని పూజలు నిర్వహించారు. శ్రీరాందేవ్ హార్డ్‌వేర్ వ్యవస్థాపకులు బలరాంపటేల్, సునీల్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ప్యాన్ కొనుగోలు చేసి మొదటి బోణి చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.... నేడు మన సమాజంలో నిరుద్యోగ భృతి పెరిగిపోవడంతో చాలామంది స్వయం ఉపాధి పొందుతున్నారని తెలిపారు. కొత్తూర్ ఇండస్ట్రీ పరంగా ఇతర రాష్ట్రాల నుండి మన కొత్తూర్‌లో చాలా మంది వలస వచ్చి స్థిరపడిపోయారు. దీంతో కొత్తూర్ దినదినాభివృద్ధి చెందడంతో పాటు పాపులేషన్ విపరీతంగా పెరిగిపోయింది. దీంతో చాలా మంది స్వయంగా ఉపాధిని పెంపొందించుకోవడం చాలా గర్వంగా ఉందని తెలిపారు. ఇలా స్వయం ఉపాధి పొందే వారికి ప్రతి ఒక్కరం సహకరించాలన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీవైస్ చైర్మెన్ ఈట గణేష్, బిల్డింగ్ ఓనర్ పీర్లగూడెం మహేష్‌గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్య దేవేందర్‌యాదవ్, వైస్ చైర్మెన్ డోలీ రవీందర్, కౌన్సిలర్స్ కోస్గి శ్రీనివాస్, సోమ్లా నాయక్, మాదారం నర్సింహ్మాగౌడ్,అనితాశ్రీనివాస్‌గౌడ్, మాధవిగోపాల్‌గౌడ్, ఎంపీటీసీ రాజేందర్‌గౌడ్, మాజీసర్పంచ్ ఎనుగు జనార్దన్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు విజయ్‌పాల్‌రెడ్డి, సత్యంగౌడ్, కోస్గి యాదయ్య, నర్సింహ్మా, రమేష్ పటేల్, కుమ్మరి రవి, బాల్‌రాజ్, రాంచెందర్‌గౌడ్ గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

## మహనీయుల త్యాగాల ఫలితమే స్వాతంత్ర్యం

**-ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి**

**పెద్దశంకరంపేట, ఆగస్టు 18 ప్రభాతవార్త:** ఎందరో మహనీయుల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే మనకు స్వాతంత్ర్యం లభించిందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన క్రీడా పోటీల్లో ప్రతిభ కన బరిచిన విద్యార్థులకు గురువారం బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గాంధీజీ కలలను సిఎం కేసీఆర్ నిజం చేస్తున్నాయని అన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, టీఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మురళీ పంతులు, ఎంపీడీవో రియు జుద్దీన్, ఎంఈవో బుచ్చానాయక్, పట్టణ సర్పంచి సత్యనారాయణ, నాయకులు విగ్రం వేణుగోపాల్‌గౌడ్, ఆర్ఎన్. సంతోష్‌కుమార్, సర్పంచులు, ఎంపీటీసీలు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ పాఠశాల,కాలేజీల్లో చదివే విద్యార్థులకు స్కాలర్‌షిప్

నాగారం ఆగస్టు18,ప్రభాతవార్త : విప్రో కేర్స్‌తో కలిసి విప్రో కన్స్యూమర్ కేర్ తమ ఏడవ ఎడిషన్ సంతూర్ ఉమెన్స్ స్కాలర్‌షిప్ కార్యక్రమాన్ని తెలంగాణ మరియు ఇతర రాష్ట్రాలో ప్రారంభించింది.ఉన్నత విద్యనభ్యసించాలనే కోరిక ఉన్నప్పటికి ఆర్థికంగా వెనుక బడిన వర్గాలకు చెందిన ప్రతిభావంతులైన బాలికలకు తగిన మద్దతునందించడంలో భాగంగా ఈ స్కాలర్‌షిప్‌లను అందిస్తుంది.తెలంగాణ రాష్ట్రాలో 10వ తరగతి నుండి 12వ తరగతి వరకూ ప్రభుత్వ పాఠశాలలు,కాలేజీలలో విద్యనభ్యసించిన విద్యార్థులు ఈ స్కాలర్‌షిప్‌లకు అర్హులు ఈ స్కాలర్‌షిప్‌ల కోసం దరఖాస్తులు ఆగస్టు 18 నుండి సెప్టెంబర్ 18వరకు స్వీకరిస్తారని విద్యార్థులు ఆన్‌లైన్‌లో సంతూర్ స్కాలర్‌షిప్ వెబ్ సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని వెల్లడించింది.

### ప్రతి ఒక్కరూ జమ్మి మొక్కను నాటాలి

**నిజాంపేట, ఆగస్టు 18 ప్రభాతవార్త:** అంతరించిపోతున్న జమ్మి చెట్టును దాని విశిష్టత రీత్యా ప్రతి ఊరిలో ప్రతి గడిలో నాటుకోవాలని జెడ్పీటీసీ పంజా విజయ్‌కుమార్ అన్నారు. గురువారం నస్కల్ గ్రామంలోని పెద్దమ్మ దేవాలయ ప్రాంగణంలో జమ్మి మొక్కను నాటి దాని విశిష్టతను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందువులు జమ్మి చెట్టును విశేషంగా పూజిస్తారని అన్నారు. కాగా 15 రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన కొమ్మాట రమేష్ కుటుంబాన్ని పరామర్శించి రూ. 10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా రాంపూర్ గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నాయకులు జెల్లా దుబ్బ రాజాగౌడ్, కేసర్ల యాదగిరిని పరామర్శించి యోగక్షేమాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ సీనియర్ నాయకులు పుట్టి అక్షక్, దేవుని రంజిత్, దేశెట్టి లింగం, మెట్టు స్వామి, బి. స్వామి, నాగరాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

### పట్టణంలో నేటి నుండి కృష్ణాష్టమి వేడుకలు

**చిన్నశంకరంపేట, ఆగస్టు 18,ప్రభాతవార్త:** శ్రీకృష్ణ దేవాలయంలో నేటి నుంచి కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించనున్నట్లు యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు పూలపల్లి యాదగిరి యాదవ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కృష్ణాష్టమివేడుకల్లో భాగంగా ధ్వజారోహనం, పూజ, కోలాటం, ఊరేగింపు, ఉట్టి కొట్టుటవంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

**అదనపు ఆదాయాన్ని సంపాదించే వెసులుబాటు కల్పిస్తోంది**
శామీర్‌పేట ఆగస్టు18,ప్రభాతవార్త : అమెజాన్ తన ఐ హావ్ స్పేస్ కార్యక్రమం ద్వారా తెలంగాణలోని వేలాది మంది భాగస్వాములతో కలిసి పని చేస్తుండగా ఇది హైదరాబాద్‌కు చెందిన భాగ్యరాజు వంటి వ్యక్తులకు అదనపు ఆదాయాన్ని సంపాదించేందుకు వెసులు బాటు కల్పిస్తోంది.ఈ పండుగ సీజన్‌లో అమెజాన్ తెలంగాణ అంతటా తన డెలివరీ నెట్‌వర్క్‌ను వృద్ధితో పాటు విస్తరించుకుంటోంది.ఐ హ్యావ్ స్పేస్ ప్రోగ్రాం ద్వారా ఇది ప్రతి ఒక్కరూ తమ ఎంటర్‌ప్యూనర్ సామర్థ్యాలను తెలుసుకుని, వినియోగించుకునేందుకు,లాస్ట్ మైల్ డెలివరీ ప్రోగ్రామ్‌లతో తమ పరిధిని విస్తరించుకునే అవకాశాన్ని కల్పిస్తోంది.స్థానిక స్టోర్‌లు వ్యాపార యజమానులతో భాగస్వాములైన తమ స్టోర్‌కు 2నుండి 4 కి.మీ పరిధిలోని విని యోగదారులకు ఉత్పత్తులను డెలివరీ చేసేందుకు తమ ఆదాయానికి అదనంగా సం పాదించుకునే అవకాశాన్ని సృష్టిస్తోంది.

## 25వ రోజుకు చేరిన వీఆర్ఏల నిరవధిక సమ్మె

**కొల్చారం, ఆగస్టు18 ప్రభాతవార్త:**
రాష్ట్ర ప్రభుత్వం వీఆర్ఏలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని వీఆర్ఏల మండల అధ్యక్షుల అబ్బాస్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అబ్బాస్ మాట్లాడుతూ తమకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని వీఆర్ఏలు కొల్చారంలోని మెదక్-హైదరాబాద్ ప్రధాన రహదారి ప్రక్కన బస్టాండ్ ఆవరణలో చేస్తున్న నిరవధిక సమ్మె 25వ రోజుకు చేరిందన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా తమ డిమాండ్లను నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు సత్తయ్య, నీరుడి భూమమ్మ, రామయ్య, శివయ్య, కిష్టయ్య, అంజయ్య, నర్సయ్య, భూమమ్మ, అమరేశ్వరి, రాజు, వీరయ్య, నర్సింలు తదితరులు ఉన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

**చిన్నశంకరంపేట,ఆగస్టు 18, ప్రభాతవార్త:**
నేడు మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీవో గణేష్ రెడ్డి తెలిపారు. గురువారం ఆయన చిన్నశంకరంపేటలో మాట్లాడుతూ శుక్రవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎంపీపీ ఆవుల భాగ్యలక్ష్మీ అధ్యక్షతన మధ్యాహ్నం 2 గంటలకు సర్వసభ్య సమావేశం జరుగుతుందని, సర్పంచులు, ఎంపీటీసీలు అన్ని శాఖల అధికారులు హాజరుకావాలని ఆయన సూచించారు.



కొరైములలో గురువారం మృతి చెందిన యాదయ్య అంత్యక్రియల కొరకు కుటుంబ సభ్యులకు గ్రామ సర్పంచ్ ఒరుగంటి వెంకటేశ్ గౌడ్ ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసినట్లు తెలిపారు. సర్పంచ్ వెంట వార్డు సభ్యులు ఎరుకల దుర్గారాజు గౌడ్ తదితరులున్నారు. ( ఘట్‌కేసర్ రూరల్, ప్రభాతవార్త )

## ఘనంగా క్రిష్ణాష్టమి వేడుకలు ..

**హుస్నాబాద్,ఆగస్టు 18, ప్రభాతవార్త :** శ్రీకృష్ణజన్మాష్టమి సందర్భంగా హుస్నాబాద్‌లోని శ్రీచైతన్య పాఠశాల స్కూల్,శ్రీ సిద్ధార్థ ఇంగ్లీష్‌మీడియం పాఠశాలలోనూ విద్యార్థులు కృష్ణుని వేషధారణలో పాల్గొని వేడుకల్లో పాల్గొని అబ్బురపరిచారు. గోపికలు, కృష్ణుని వేషధారణలు చూపరులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో శ్రీచైతన్య స్కూల్‌కు చెందిన మల్లెపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, డిజిఎం లక్ష్మణరావు, ఆర్ఐ రాజు, కోఆర్డినేటర్ నాయుడు, ప్రిన్సిపాల్ క్రిష్ణవేణి,డీన్ సతీష్, ఏవో తిరుపతి, ప్రీప్రైమరీ ఇంచార్జి నిరోష, ప్రైమరి ఇంచార్జ్ అశ్విని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొనగా శ్రీసిద్ధార్థ పాఠశాలకు చెందిన కరస్పాండెంట్ ఏనుగు రాధా సురేందర్‌రెడ్డి, ప్రిన్సిపల్ నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

### యాదవ సంఘం ఆధ్వర్యంలో...

**చిన్నకోడూరు, అగస్టు 18, ప్రభాతవార్త :** గురువారం యాదవ సంఘం అధ్వర్యంలో మండల అధ్యక్షుడు కన్నెబోయిన రాజుయాదవ్, మండల కమిటీ అధ్యక్షతన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కన్నెబోయిన రాజు యాదవ్ మాట్లాడుతూ శ్రీ కృష్ణుని వారసులం అయినా యాదవులు పాడి పశు సంపద, విద్యా, వ్యవ సాయం, పారిశ్రామిక అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్నారు. కార్యక్ర మంలో సర్పంచ్ కాల్వ ఎల్లయ్య యాదవ్, మాజీ సర్పంచ్ పెరబోయిన శ్రీకాంత్ యాదవ్, బంక పోచయ్య యాదవ్, గుండెల్లి వేణు యాదవ్, సందెబోయిన నాగరాజు యాదవ్,కుల పెద్దలు పాల్గొన్నారు.

### కబడ్డీ పోటీల్లో విజయం సాధించిన జూనియర్ కళాశాల

**హుస్నాబాద్ రూరల్, ఆగస్టు 18, ప్రభాతవార్త :** జిల్లాస్థాయి కళాశాల క్రీడోత్స వాల్లో భాగంగా నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో హుస్నాబాద్ బాలుర కళాశాల జట్టు విజయం సాధించింది.ఈ విజయం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ దేవస్వామి చిన్నారులను అభినందించారు.కబడ్డీ పోటీల్లో సిద్దిపేట జిల్లాలోని తొగుట కళాశాల జట్టు పోటీపడగా అత్యున్నత ప్రతిభ కనబరిచిన హుస్నాబాద్ జట్టు వియాన్ని సాధించింది.ఈ క్రీడాపోటీలు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి సూర్యప్రకాశ్ ఆధ్వర్యంలో నిర్వహించగా ఉపన్యాసకబృందం బండారు ఎల్లాగౌడ్, విద్యాసాగర్‌రెడ్డి, ఎస్ఎస్ రాఉ, వాల్యా, రణధీర్, దేవరాజు, బుర్ర రమేష్, వెంకటముత్యం, దాశివ, రజిని, రాణి, మమత, వెంటేశ్వరస్వామి పాల్గొన్నారు.

### విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

**కొండపాక, ఆగస్టు 18, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వాతంత్ర్య భారత వజ్రోత్సవ ద్విసప్తాహం వేడుకలు కొండ పాక మండలంలో అట్టహసంగా నిర్వహిస్తున్నారు. గురువారం ఈ కార్య క్రమానికి ఎంపిడిఓ రాంరెడ్డి, ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి హాజరై ప్రీడం కప్ మండల స్థాయి ఉపాధ్యాయులకు, విద్యార్థులకు పోటీలను వేద ఇంట ర్నేషనల్ స్కూల్ ప్రాంగణంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. కబడ్డీ, రన్నింగ్, షాట్‌పూట్, లాంగ్‌జంప్ అంశాల్లో క్రీడాలు నిర్వహించడం జరుగుతుంద న్నారు. కార్యక్రమంలో హెచ్ఎం నాగరాజు, రామచంద్రం, పిడిలు భాస్కర్‌రెడ్డి, లక్ష్మణ్‌రావు, పిఈటిలు సతీష్,పాల్గొన్నారు.

## అన్ని వర్గాల సంక్షేమమే కెసిఆర్ లక్ష్యం

**-గజ్వేల్ ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్**

**గజ్వేల్, ఆగస్టు 18 (ప్రభాతవార్త):**
అన్ని వర్గాల అభ్యున్నతి, సంక్షేమం కోసం సిఎం కెసిఆర్ కృషి చేస్తున్నారని గజ్వేల్ ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామంలో రజక సంఘం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో బంగారు తెలంగాణ నిర్మించుకున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత అన్ని కులాలను సమానంగా చూస్తున్నారని తెలిపారు. రజక సంఘం భవన నిర్మాణానికి ప్రభుత్వం రూ.10 లక్షలు మంజూరు చేసిందన్నారు. సిఎం కెసిఆర్ ఆశీర్వాదం, మంత్రి హరీశ్‌రావు సహకారం మరువలేనిదన్నారు. రజకుల కోసం ఎండిసి కార్పోరేషన్ ఏర్పాటు చేశారని, అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ఆశయం అన్నారు. అన్ని వృత్తులను ప్రోత్సహిస్తూనే ఆర్థికంగా ఎదిగేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం సీఎం కెసిఆర్ నిర్విరామంగా పనిచేస్తున్నారన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ సబ్బండ వర్గాల ఆత్మగౌరవానికి, మహిళా చైతన్యానికి ప్రతీక అన్నారు. హక్కుల కోసం పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. అలాగే రజకులకు ప్రభుత్వం 250 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు మండల అధ్యక్షుడు మద్ది రాజిరెడ్డి, ఏఈ నాగేందర్, పిఏసిఎస్ డైరెక్టర్ చాడ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసి ఆనందం, టిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన ముత్యం, నర్సింలు, రవి, స్వామి, కనకయ్యలు పాల్గొన్నారు.

### బాధిత కుటుంబానికి పరామర్శ

**బెజ్జంకి, ఆగస్టు 18, ప్రభాతవార్త:** మండల పరిధిలోని దాచారం గ్రామానికి చెందిన రైతు కనగండ్ల బాబు ఇటీవల మృతి చెందగా గురువారం బిజెపి నాయకులు దాచారం గ్రామ ఎంపిటిసి కొలిపాక రాజు బాధిత కుటుంబీకులను పరామర్శించారు. ఈ సందర్భంగా 50 కిలలో బియ్యం అందజేశారు. అయన వెంట నాయకులు బూర్గుల నితిన్‌రావ్, లక్ష్మణ్, దీటి రాజు, మొండయ్య, వరప్రసాద్, బాబు, మురళి తదితరులు ఉన్నారు.

## విఆర్ఎలపై సిఎం కెసిఆర్ మొండివైఖరి విడనాడాలి



ఘట్‌కేసర్‌లో విఆర్ఏల సమ్మెలో మాట్లాడుతున్న స్కైలాబ్‌బాబు

**ఘట్‌కేసర్, ఆగస్టు 18, ప్రభాతవార్త:**
ముఖ్యమంత్రి కేసీఆర్ తన మొండివైఖరి వీడి విఆర్ఏల డిమాండ్లను నెరవేర్చాలని కులవివక్షపోరాట సమితి (కెవిపిఎస్) రాష్ట్ర ప్రధానకార్యదర్శి టి.స్కైలాబ్‌బాబు డిమాండ్ చేశారు. ఘట్‌కేసర్ తహసీల్ కార్యాలయ ఆవరణలో గత 25 రోజులుగా విఆర్ఏలు నిరవధికసమ్మె చేస్తుండగా గురువారం ఆయన చేరుకొని దీక్షాశిభిరాన్ని సందర్శించి వారికి సంఘీభావం తెలిపారు. కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఎన్.బాలు, సిఐటియు జిల్లా కోశాధికారిణి ఎన్.సభితలు వచ్చి విఆర్ఏలకు మద్దతు తెలిపి మాట్లాడారు. విఆర్ఏల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిశీలించకుండా మొండిగా వ్యవహరిస్తుందని అర్హులైన విఆర్ఏలకు పదోన్నతి కల్పించడంతో పాటు చనిపోయిన విఆర్ఏల వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని స్కైలాబ్‌బాబు డిమాండ్ చేశారు. విఆర్ఏల సమస్యలు తీర్చేదాకా ఆందోళన కొనసాగించాలని త్వరలో హైదరాబాద్‌లో రాష్ట్ర స్థాయి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో విఆర్ఏల జేఏసీ అధ్యక్షులు కె.కృష్ణ, సభ్యులు రామాకాంత్, నరసింహ, రాకేశ్, సత్యానంద, కుమార్, మహేశ్, వంశీ, ఖలీల్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సాయం

**కోట్‌పల్లి, ఆగస్టు 18, ప్రభాతవార్త :**
రాంపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త సాలే వెంకటేష్ గత పది రోజుల కిందట ఆనారోగ్యంతో బాధపడుతూ గురువారం నాడు మృతి చెందడంతో దీంతో కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్ అదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాహిద్‌మియా మృతి చెందిన కుటుంబ సభ్యులను ఓదార్చి కుటుంబానికి అంత్రక్రియల కోసం రూ. 5 వేలు అందజేశారు. ఈసందర్బంగా అయన మాట్లాడుతూ....కాంగ్రెస్ పార్టీకి వెంకటేష్ ఎంతో కృషి చేశారన్నారు. అయన మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని అయన కోనియాడ్డారు. అయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు మధవ్, బిచ్చయ్య, వెంకటయ్య, ముకుందం, అనంతయ్య, లవకుమార్, శశికాంత్, బల్వంతు, నర్సిములు, తదితరులు ఉన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ

**యాచారం, ఆగస్టు 18 ప్రభాతవార్త**
మండల పరిధిలోని కుర్మిద్ద గ్రామానికి చెందిన సురిగి ఆంజనేయులు అనారోగ్యంతో భాదపడుతున్న నేపధ్యంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో మంజూరైన రూ. 14,500 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును గురువారం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్రి నిరంజన్‌రెడ్డి తండ్రి జంగయ్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సురిగి రాజు, పి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



సిఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ చేస్తున్న దృశ్యం

### మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ

**ములుగు, ఆగస్టు 18 (ప్రభాతవార్త):**
మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, మహిళా సాధికారతే లక్ష్యంగా రోటరీ క్లబ్ ఆఫ్ గజ్వేల్ ముందుకు సాగుతుందని అధ్యక్షుడు ఏనుగు బాపురెడ్డి అన్నారు. ములుగు మండల పరిధిలోని అన్నసాగర్ గ్రామంలో గురువారం పేదింటి మహిళలకు రోటరీక్లబ్ ఆఫ్ గజ్వేల్ వారు అధ్యక్షుడు ఏనుగు బాపురెడ్డి ఆధ్వర్యంలో ఉచితంగా కుట్టుమిషన్‌లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రోటరీక్లబ్ గ్రామీణ వికాస్ యోజన చైర్మన్ చంటి హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మహిళలు అభివృద్ధి చెందితే దేశం మరింత అభివృద్ధి చెందుంతుందని, స్వశక్తితో మహిళలు అనుకున్న దానిని సాధించగలరని ఆయన అన్నారు. రోటరీక్లబ్ ద్వారా పేద ప్రజలకు సేవ చేయడం రోటరీ క్లబ్‌లో ఉన్న సభ్యులు అందరూ అదృష్టంగా భావించాలని ఆయన తెలిపారు.కార్యక్రమంలో కార్యదర్శి బాబుగౌడ్,తదితరులు పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

The General public hereby informed that pertains to **Sri. BEGARI (JAKATA) ASHOK S/o. BEGARI (JAKATA) NARSIMULU,** aged about 43 years, Occ: Business, R/o H.No.3-35, Athvelly Village, Medchal Mandal, Medchal-Malkajgiri District, Telangana State., has approached the Alwal Branch, Shriram City Union Finance Ltd., Hyderabad to obtain Loan by put their documents by way of Mortgage in respect of Schedule of Property to secure the future Liability towards loan amount. If any person or person/s having any objection, right, claim, title, interest over the Schedule of Property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to **Sri. BEGARI (JAKATA) ASHOK** and no claim or no objection of any kind thereafter will be entertained.

**SCHEDULE OF THE PROPERTY**

All that the Open Place, House No. 3-43, admeasuring 216.66 Sq.yds., or 181.12 Sq.mts., Situated at Athvelly Village and Grampanchayath, Medchal Mandal, Medchal-Malkajgiri District, Telangana State and bounded by: North: House No.3-43 of Jakata Krishna, South: 25' Wide Road, East: 17'-6" Wide Road, West: House of 3-44 of Jakata Ramulu.

**Sd/- P. SRINIVASA RAO**
**Advocate**
Flat No.A-14, G.F., Srinivasa Heights Apts, Adarshnagar, Uppal, Hyderabad-39. **Cell: 93466 66438**



తలకొండపల్లిలో సర్వాయి పాపన్న విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎంపిపి తిరుమని నిర్మల శ్రీశైలం గౌడ్,గౌడ సంఘం నాయకులు తదితరులు



చిల్కూర్ గ్రామంలో పాపన్న విగ్రహానికి నివాళులర్పిస్తున్న బిఎస్పి నాయకులు



చేవెళ్ళలోని సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పిస్తున్న టీపీసీసీ సంయక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్



పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే, తదితరులు.



పాపన్న గౌడ్ చిత్రపటానికి ఘన నివాళులర్పిస్తున్న గౌడ సంఘం సభ్యులు.



మాట్లాడుతున్న యాచారం వెంకటేశ్వర్లుగౌడ్



గండిగూడ గ్రామంలో పాపన్న చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం



సర్దార్‌పాపన్న విగ్రహానికి నివాళులర్పిస్తున్న సంఘం నాయకులు

# సర్దార్ సర్వాయి పాపన్న సేవల చిరస్మరణీయం

### తలకొండపల్లి మండలంలో

**తలకొండపల్లి ఆగస్టు18,ప్రభాతవార్త :** సర్వాయి పాపన్న జీవింతం అందరికి ఆదర్శమని ఎంపిపి తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్ పేర్కొన్నారు.గురువారం తలకొండపల్లి మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అంతకుముందు గౌడ్ సంఘం మండల అధ్యక్షుడు బాలకుమార్ గౌడ్, కార్యవర్గం ఆధ్వర్యంలో దొంగ రోడ్డు చౌరస్తా నుంచి ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు.పాపన్న గౌడ్ విగ్రహానికి ఘనంగా పూలమాలలతో నివాళులర్పించారు.అనంతరం ఎంపిపి నిర్మల శ్రీశైలంగౌడ్ మాట్లాడుతూ....సర్వాయి పాప న్న చేసిన సేవలను కొనియాడారు.అదే విధంగా సర్వాయి పాపన్న విగ్రహానికి టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుమ్మరి శంకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ టి.చంద్రశేఖర్ రెడ్గి,గౌడ సంక్షేమ సంఘం నాయకులు బత్తుల బాలకుమార్ గౌడ్,స్వామిగౌడ్, సత్యనారాయణ గౌడ్,తదితరులు నివాలులర్పించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో కృష్ణ,ఉప తహసీల్దార్ శ్రీనివాస్ గౌడ్,వైస్ ఎంపిపి శ్రీనివాస్ రెడ్డి,సర్పంచ్ లలిత జ్యోతయ్య ,ఉప సర్పంచ్ అనిల్ ,పెద్దలు టివి గౌడ్,సుధాకర్,కృష్ణ చందు,విజయ్,వెంకటయ్య,గుజ్జుల మహేష్,రవి గౌడ్,విష్ణు గౌడ్,యాదయ్య గౌడ్,అశోక్ గౌడ్,రాఘు రాములు,శ్రీనివాస్ గౌడ్,స్వామి గౌడ్,శేఖర్ గౌడ్,గణేష్ గౌడ్,ప్రవీణ్ గౌడ్, ఈశ్వర్ గౌడ్,అంజయ్య కృష్ణ గౌడ్,కుమార్ గౌడ్,ప్రవీణ్ గౌడ్,సురేష్ గౌడ్,పాండు గౌడ్,మల్లయ్య గౌడ్,శివశంకర్, శేఖర్,ఈశ్వర్ గౌడ్,మహేష్ యాదయ్య,వివిధ గ్రామాల నుంచి వచ్చిన యువకులు తదితరులు పాల్గొన్నారు.

### మొయినాబాద్ మండలంలో

**మొయినాబాద్ ఆగస్టు 18, ప్రభాతవార్త :** బహుజన రాజ్యాధికార పోరాట యోదుడు సర్దార్ సర్వాయిపాపన్న అని బిఎస్పి మండల కన్వీనర్ చేవెళ్ల ప్రభుచరణ్ అన్నారు, గురువారం సర్దార్ సర్వాయిపాపన్న గౌడ్ జయంతి సందర్భంగా మండలంలోని చిల్కూర్ గ్రామంలోని విగ్రహం వద్ద బిఎస్పి పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళ్ళు అర్పించారు, ఈ సందర్భంగా మండల కన్వీనర్ ప్రభుచరణ్ మాట్లాడుతూ 372 సంవత్సరాల క్రితమే దేశంలోని మొట్టమొదటి బహుజన రాజ్యాన్ని సాధించిన గౌడ బిడ్డ సర్వాయి పాపన్న అని కొనియాడారు.ఈ కార్యాక్రమంలో మొయినాబాద్ మండల బివిఎఫ్ కన్వినర్ విక్రమ్ రాయ్ అజీజ్‌నగర్ దర్గ ప్రసాద్, హిమయ్‌తనగర్ శాంతి కుమార్, చిల్కూర్ దిలీప్, పూడురు ప్రమోద్, మల్లేపల్లి రాజు, కట్టమీది రాజు, పాల్గోన్నారు,

### చేవెళ్ల మండలంలో

**చేవెళ్ల, ఆగస్టు 18, ప్రభాతవార్త :** కుల వృత్తులను ఏకం చేసిన గొప్ప వ్యక్తి సర్వాయి పాపన్న చేసిన సేవలు చీరస్మరణీయమని టీపీసీసీ సంయక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సర్వాయి పాపన్న గౌడ్ 372వ జయంతిని పురస్కరించుకుని గురువారం చేవెళ్ళలోని ఆయన విగ్రహనికి పూల మాలలు వెసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా టీపీసీసీ సంయక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఆసియా ఖండంలోనే పాపన్న గొప్ప వీరుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో గౌడ్ సంఘం నాయకులు రాఘవేందర్‌గౌడ్,డిసిసి ప్రధాన కార్యదర్శి పెంటయ్యగౌడ్, బిజెపి చేవెళ్ల మండల ప్రధాన కార్యదర్శి అంనంతరెడ్డి, కాంగ్రేస్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు మల్లేష్,పాండు యాదవ్, నాయకులు కాసుల నాగరాజుగౌడ్, సూర్యపెట శ్రీనివాస్ గౌడ్, కాసుల కుమార్‌గౌడ్, దయనంద్‌గౌడ్,కాసులు అశోక్ గౌడ్, కాసుల విఠలయ్యగౌడ్,కాసుల రాములు, డాక్టర్ విజయగౌడ్, ప్రభులింగం, సుదాకర్‌గౌడ్, కాసులు స్వామి గౌడ్, కాసుల ప్రవీన్‌గౌడ్, కాసుల లక్ష్మణ్‌గౌడ్, పామెన యాదగిరిగౌడ్, మాజీ సర్పంచ్ బాలయ్య, మల్లేష్‌గౌడ్, చీర శ్రీనివాస్,మధుసూదన్‌రెడ్డి,మహేందర్,సురేష్ పాల్గోన్నారు.

### షాద్‌నగర్‌లో

**షాద్‌నగర్, ఆగస్టు 18, (ప్రభాతవార్త) :** మొగలాయి విస్తరణను తొలిసారిగా అడ్డుకొని ఎన్నో పోరాటాలు చేసిన అపరయోధుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ అని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ పేర్కొన్నారు. గురువారం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని పురస్కరించుకొని షాద్‌నగర్ పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయం ముందు ఉన్న ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సర్వాయి పాపన్నగౌడ్ పోరాట పటిమను ప్రజలకు వివరించారు. మొఘల్ పాలకుల అరాచకాలను, భూస్వాములు, దొరల గుత్తాధిపత్యాన్ని ఎదిరించి తానే సొంతంగా ఒక రాజ్యాన్ని ఏర్పాటు చేసుకోవడంతో పాటు ఏకంగా గోల్కొండ కోటనే ఏలిన ధీరుడిగా చరిత్రకెక్కిన ఒక బహుజన వీరుడి గాధ సర్ధార్ సర్వాయి పాపన్నగౌడ్ చరిత్ర అందరికీ ఆదర్శమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు మాజీ ఎంపీపీ శివశంకర్‌గౌడ్, స్థానిక గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### శంషాబాద్ మండలంలో

**శంషాబాద్ ఆగస్టు18,ప్రభాతవార్త :** దశాబ్దాల క్రితమే స్వయం పాలన కోసం ఉద్యమించిన మహావీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని గండిగూడ గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షుడు మండడి శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు.సర్దార్ సర్వాయి పాపన్న 372వ.జయంతి సందర్భంగా గండిగూడ గ్రామంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మూడున్నర శతాబ్దాల క్రితమే నవాబుల పేతాదారులుగా మారిన అగ్రవర్ణాల దోపిడికి వ్యతిరేకంగా పోరాటం చేసిన గొప్ప వీరుడు అని పేర్కొన్నారు.తెలంగాణ పౌరుషాన్ని చాటిచెప్పిన మహా నాయకుడు అని గోల్కొండ కోటని ఏలిన దీశాలి అని శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఘాన్సిమియా గూడ మాజీ ఉప సర్పంచ్ చింతకింది జగన్ గౌడ్,గౌడ సంఘం నాయకులు ధనుంజయ్ గౌడ్,అంజయ్య గౌడ్,వేణు గౌడ్,మురళి గౌడ్,మధు గౌడ్,పాల్గొన్నారు.

### కొందుర్గు మండలంలో

**కొందుర్గు, ఆగస్టు 18, (ప్రభాతవార్త) :** బహుజన రాజ్యస్థాపన కోసం మొఘల్ సామ్రాజ్యంపై పోరాటం చేసి విజయం సాధించిన యుద్ద వీరుడు స్వర్గీయ సర్దార్ పర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. గురువారం స్థానిక బస్టాండ్ ఆవరణలో సర్దార్ పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన బూస్వాములను, పెత్తందారులను ఎదిరించి అనగారిన వర్గాల ప్రజల కోసం చేసిన పోరాటాలను ఈ సందర్భంగా గీతాకార్మిక సంఘం నాయకులు కందుకమల లక్ష్మయ్యగౌడ్, జగదీశ్వర్‌గౌడ్, అమృతతయ్యగౌడ్‌లు కొనియాడారు. అలాగే చౌదరిగూడెం మండల కేంద్రంలో సైతం పాపన్నగౌడ్ జయంతిని జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కె.రాములుగౌడ్, బాయికాడి రాజేందర్‌గౌడ్, మహేందర్‌గౌడ్, పి.రామకృష్ణాగౌడ్, అనిల్‌గౌడ్, నరేందర్‌గౌడ్, చిన్నరాజుగౌడ్, పెద్ద కృష్ణయ్యగౌడ్, శివశంకర్‌గౌడ్, వేణుగోపాల్‌గౌడ్, సురేందర్‌గౌడ్, రాజాశేఖర్‌గౌడ్, అనంతరాంగౌడ్, నందీశ్వర్‌గౌడ్, శ్యాంగౌడ్, సాయిరాంగౌడ్, విలేఖరి కృష్ణయ్యగౌడ్ పాల్గొన్నారు.

### మాడ్గుల మండలంలో

**మాడ్గుల,ఆగష్టు18,ప్రభాతవార్త:-** సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకంమని రాష్ట్ర పంచాయితీ చాంబర్ కార్యదర్శి,కల్వకుర్తి అభివృద్ధి సాదన కమిటి అధ్యక్షులు,సుద్దపల్లి సర్పంచ్ యాచారం వెంకటేశ్వర్లుగౌడ్ అన్నారు.గురువారం మండలంలోని అవురుపల్లిలో సర్దార్ సర్వాయి పాపన్న372వ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాడ్గుల ఎంపిటిసి సభ్యులు కొత్త పాండుగౌడ్,బిసి సంఘం రాష్ట్ర నాయకులు దుర్గయ్య గౌడ్,గౌని నర్సిహ్మగౌడ్,దండు శ్రీనివాస్‌గౌడ్,పాలకుర్ల రాజుగౌడ్,వెంకటయ్యగౌడ్,కొప్పుల శివరాజుగౌడ్,కొప్పుల వెంకటయ్యగౌడ్,లాలయ్యగౌడ్,మట్టవెంకటష్‌గౌడ్,యాచారం బిక్కుగౌడ్,చంద్రయ్యగౌడ్,ఎల్లయ్యగౌడ్,గౌని సురేష్‌గౌడ్, దళపతిగౌడ్,మట్టపల్లి రమేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### షాబాద్ మండలంలో

**షాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త :** మొఘల్ పాలకుల అధిపత్యాన్ని ఎదిరించి బహుజన రాజ్యాస్థాపన చేసిన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని గౌడ సంఘం నాయకులు తెలిపారు. సర్వాయి పాపన్నగౌడ్ 372వ జయంతిని పురస్కరించుకుని మండల గౌడ సంఘం భవనం ముందు ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... ఖిలాషాపూర్ కేంద్రంగా చేసుకుని మొఘల్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన ఘనుడు సర్వాయి పాపన్న అని కొనియాడారు. బహుజనుల రాజ్యస్థాపన కోసం పోరాడిన తెలిపారు. ఆయన జయంతిని ప్రభుత్వం అధికారికంగా చేపట్టడం సంతోషకరమన్నారు. అలాగే మండల పరిధిలోని పెదవీడు గ్రామంలో గ్రామ సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ చిత్రపటానికి గ్రామస్థులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో మండల గౌడ సంఘం నాయకులు ఉన్నారు.

## గిరిజన రిజర్వేషన్లను వెంటనే పెంచాలి



తహసీల్దార్ వినతిపత్రం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**తలకొండపల్లి ఆగస్టు18,ప్రభాతవార్త :** గిరిజనుల రిజర్వేషన్లు వెంటనే పెంచాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుజ్జల మహేష్ డిమాండ్ చేశారు.గురువారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండల తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ....తెలంగాణ రాష్ట్రం వచ్చి 8 సంవత్సరాలు అవుతున్న రాష్ట్రంలో గిరిజనులకు ఎక్కడ న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ గిరిజన రిజర్వేషన్లు జనాభా ప్రాతిపదికన 6 నుంచి 10శాతానికి పెంచుతామని ప్రకటించి ఇప్పటి వరకు జాడనే లేకుండా పోయిందని అన్నారు.సిఎం కెసిఆర్ గిరిజనులకు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని ఆయన ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ నాయకులు బానావత్ రమేష్,శ్రీను,మహేష్ కుమార్,శేష్య ,గోపాల్ నాయక్,గిరిజన విద్యార్థులు పాల్గొన్నారు.

## దెబ్బడగూడ వివేకానంద యువజన సంఘం అధ్యక్షుడిగా సుధాకర్‌రెడ్డి

**కందుకూరు, ఆగస్టు 18, ప్రభాతవార్త:** దెబ్బడగూడ స్వామి వివేకానంద యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా ఎన్నికైన కళ్ళెం సుదాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో పూర్తిస్తాయి కమిటీని ఏర్పాటు చేశారు. సంఘం పూర్వ ప్రతినిదులు ఎల్మటి దేవేందర్‌రెడ్డి, జిట్ట రాజేందర్‌రెడ్డి జరిగిన ఈకర్యక్రమంలో అధ్యక్షులుగా కళ్ళెం సుదాకర్‌రెడ్డి, ప్రధానకార్యదర్శిగా కళ్ళె వినోద్‌రెడ్డి, కోశాదికారిగా సామల దయాకర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా సురసాని దేవేందర్‌రెడ్డి, కళ్లెం సందీప్‌రెడ్డి, సలహాదారులుగా కొంతం జంగారెడ్డి, అమరవాది మనోహర్‌గుప్త, సురసాని భూమిరెడ్డి,అమరవాది శ్రీనివాస్‌గుప్త, కళ్లెం చెన్నారెడ్డి, కమిటి సభ్యులుగా ఎల్మటి మురళిరెడ్డి, విక్రం రెడ్డి, బొడ్డు మహేందర్‌రెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, తరుణ్‌రెడ్డి, లు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సుదాకర్‌రెడ్డి మట్లాడుతు సంఘం సభ్యులు తనపైన నమ్మకంతో రెండవపర్యాయం సంఘం అధ్యక్షులుగా ఎన్నుకోవం అభినందనీయమన్నారు. సభ్యుల నమ్మకాన్ని పెద్దల అశయాలను వమ్ముచేయకుండ సంఘం ప్రతిష్ట పెరిగేలా గ్రామాభివృద్దిలో సంఘం బాధ్యత పెరిగేలా పనిచేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిదేనంద యువజన సంఘం ప్రతినిదులు పెద్దసంఖ్యలోపాల్గొన్నారు.

## పంటల సాగు నమోదును పరిశీలించిన ప్రత్యేక అధికారి



సాగు పంటలను పరిశీలిస్తున్న ప్రత్యేక అధికారి

**కందుకూరు, ఆగస్టు 18, ప్రభాతవార్త:** వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో రైతుల పంట పొలాలలో నిర్వహిస్తున్న పంటల సాగు సర్వే ప్రక్రియను గురువారం ప్రత్యేక అధికారి జోతిర్మయి పరిశీలించారు. రాచులూరు క్లస్టర్ పరిధిలోని సరస్వతిగూడ గ్రామంలో పంట పొలాలను పరిశీలించి ఏపంట ఎంత సాగుచేస్తున్నారు. వాటి వివరాలు రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పిఎం కిసాన్ ఇ కేవైసీ ఈనెల చివరి నాటికి నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ విషయంలో రైతులను చైతన్యం చేయాలని సూచించారు, కార్యక్రమం లో ఇన్‌చార్జి ఎంఎఒ యాదగిరి, ఎఇఒ స్రుజన, రైతులు పాల్గొన్నారు.

## బండి సంజయ్‌ని కలిసిన బిజెపి నాయకులు



**తలకొండపల్లి ఆగస్టు18,ప్రభాతవార్త :** ప్రజా సంగ్రామా పాదయాత్ర 1000కిలోమీటర్లు పూర్తి అయిన సందర్భంగా జనాగాం నియోజకవర్గంలో కొనసాగుతున్న పాదయాత్రలో భాగంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నీలకంఠం పాండు,సర్పంచ్ బిక్కి కుమార్‌లు కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....తెలంగాణలో గులాబీ గుండారాజకీయం నడుస్తుందని నాటి రజాకార్ల హింసను మించిన నయా నిజాం నిరంకుశ పాలన నడుస్తుందని రాబోయే రోజుల్లో టిఆర్ఎస్‌కు గుణపాఠం తప్పదని తెలంగాణలో ఎగిరేంది బిజెపి జెండానే అన్ని పేర్కొన్నారు.

## వాలీబాల్ పోటీల్లో తహసీల్దార్ జట్టు విజయం



గెలుపొందిన జట్టుకు బహుమతులు ప్రదానం చేస్తున్న దృశ్యం

**శంషాబాద్ ఆగస్టు18,ప్రభాతవార్త :** ఆజాదికా అమృత్ మహోత్సవంలో భాగంగా గురువారం నిర్వహించిన వాలీబాల్ పోటిల్లో ఫ్రీడం కప్ స్పోర్ట్స్ గవర్నమెంట్‌లో ఎంపిడివో జట్టుపై తహసీల్దార్ జట్టు విజయం సాధించింది.పెద్ద గోల్కొండలో జరిగిన టోర్నమెంట్‌లో విజేతలకు శంషాబాద్ రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ సంజీవ పెద్ద గోల్కొండ సర్పంచ్ కాముని బాయి లక్ష్మయ్య బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ అజయ్ ,తహసీల్దార్ జట్టు కెప్టెన్ నరసింహ,ఓం ప్రసాద్,శివ, మల్లేష్, నరేష్,శ్రీకాంత్,మహేందర్,తదితరులు పాల్గొన్నారు.

## 25 వ రోజుకు చేరుకున్న విఆర్ఎల నిరవధిక సమ్మె

**కందుకూరు, ఆగస్టు 18, ప్రభాతవార్త:** న్యాయమైన డిమాండ్‌ల సాదనకోసం విఅర్ఎలు చేపట్టిన నిరవదిక సమ్మె గురువారం 25 వ రోజుకు చేరుకుంది. కందుకూరు మండలంలో మండల తహసీల్దార్ కార్యాలయం అవరణలో జరుగుతున్న ఈ సమ్మెలో ఆయా గ్రామాల విఆర్ఎలు పాల్గోని తమ నిరసనను తెలియజేస్తున్నారు. వీరికి మద్దతుగా వివిద పార్టీల ప్రతినిదులు యువజన సంఘాల ప్రతినిదులు సంఘీబావం తెలియజేస్తు తమ మద్దతును తెలియజేస్తున్నారు. గురువారం జిల్లా శాఖ అధ్యక్షులు ఎడ్ల వెంకటేష్ పాల్గొని మాట్లాడారు.సిఎం కెసిఆర్ ఇచ్చిన హామిలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.న్యాయమైన డిమాండ్ల పరిష్కారం అయ్యేవరకు సమ్మె కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాకి గణేష్, సుదాకర్, జంగయ్య, సత్యనారాయణ, ప్రశాంత్‌చ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి పేదలకు వరం



లబ్ధిదారుడికి చెక్కు అందజేస్తున ్న ఎమ్మెల్సీ

**తలకొండపల్లి ఆగస్టు18,ప్రభాతవార్త :**

సిఎం సహాయనిధి పథకం నిరుపేదలకు వరంగా మారిందని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు.గురువారం తలకొండపల్లి మండల పరిధిలోని రాపూర్ గ్రామానికి చెందిన కిరణ్ కుమార్‌కు రూ.29వేల ఐదు వందల, బదునపూర్‌కు చెందిన భాగమ్మకు రూ60వేలు,చుక్కాపూర్‌కు చెందిన సంధ్యకు .36వేల రూపాయల సిఎం సహాయనిధి నుండి మంజూరైన చెక్కులను ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అందజేశారు.కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

**చుక్కాపూర్ గ్రామం :** మండల పరిధిలోని చూక్కాపూర్ గ్రామానికి చెందిన బైకాని లక్ష్మయ్యకి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సహకారంతో మంజూరైన సిఎం సహాయనిధి చెక్కును ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి అందజేశారు.ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ వెంకటరెడ్డి,వార్డు మెంబర్ శ్రీను,గ్రామ రైతు అధ్యక్షుడు గుమ్మకొండ మల్ రెడ్డి,టిఆర్ఎస్ గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు మల్లేష్,శ్రీకాంత్,దశరథం,రఘు,రంగారెడ్డి,కొడిగంటి మల్లేష్, పాల్గొన్నారు.

**వెల్జాల్ గ్రామం :** మండల పరిధిలోని వెల్జాల్ గ్రామానికి చెందిన రవీందర్‌కి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన 60వేల చెక్కును టిఆర్ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ అందజేశారు.ఈ కార్యక్రమంలో రాజు గుప్తా,శేఖర్,రాజు,శేఖర్ యాదవ్,బాలరాజు,సాయి జగన్,రవి,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వ కృషి

**చేవెళ్ల అగస్టు 18, ప్రభాతవార్త :**

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం అధిక నిధులు మంజూరు చేసి అభివృద్ధికి కృషిచేస్తుందని ఆలూరు సర్పంచ్ విజయలక్ష్మి నర్సింలు, ఉపసర్పంచ్ కిసర వెంకటేష్ యాదవ్ తెలిపారు, చేవెళ్ల మండల పరిధిలోని ఆలూరు గ్రామంలో గ్రామ పంచాయితీ నిధులు రూ 15 లక్షల అంచనా వ్యాయంతో గురువారం 1వ వార్డులో సర్పంచ్ విజయలక్ష్మి నర్సింలు, ఉపసర్పంచ్ కిసర వెంకటేష్ యాదవ్ సీసీరోడ్డు పనులను ప్రారంభించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలూరు గ్రామంలో ఇప్పటికే ప్రభుత్వ ఆధ్వర్యంలో పలు అభివృద్ది కార్యక్రమాలు చెపట్టామని మిగితా పనులు పూర్తిచేసి ప్రజలకు మౌలిక వసతులు కలిపిస్తామన్నారు, ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు గోపూలారం యాదమ్మ పోచ్చయ్య, వడ్ల నరేందర్‌చారి, వార్డు సభ్యులు గ్రామస్థులు తధితరులు పాల్గోన్నారు.



ఆలూరు గ్రామంలో 1 వార్డులో సీసీరోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన సర్పంచ్, విజయలక్ష్మి నర్సింలు, ఉప సర్పంచ్ కీసర వెంకటేష్ యాదవ్, తధితరులు,

## పేద విద్యార్థులను ఉన్నత చదువులు చదివించడమే లక్ష్యం



విద్యార్థులకు బస్‌పాస్‌లు అందజేస్తున్న చంద్రశేఖర్‌రెడ్డి

**యాచారం, ఆగస్టు 18 ప్రభాతవార్త**

పేద విద్యార్థులను ఉన్నత చదువులు చదివించడమే తన లక్ష్యమని బిఎన్ రెడ్డి ట్రస్టు చైర్మన్ బిలక ంటి చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. 1000 మందికి ఉచిత బస్ పాస్‌ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా గురువారం మండల పరిధిలోని నంది వనపర్తిలోని ఉన్నత పాఠశాలలో 200 మంది విద్యార్థులకు మొదటి విడతగా ఉచిత బస్‌పాస్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పేద ప్రజలకు ఏ ఆపద వచ్చినా బిఎన్‌రెడ్డి ట్రస్టు అండగా ఉంటుందన్నారు. మండలంలోని అన్ని గ్రామాలకు ట్రస్టు ద్వారా సేవలు అందిస్తున్నందుకు గర్వంగా ఉందన్నా,రు. నంది వనపర్తి గ్రామాన్ని జిల్లాలో ఒక ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామన్నారు. ఆర్టీసి బస్సులు విద్యా సంస్థల సమయానుగుణంగా నడపాలని డిఎంను కోరినట్లు తెలిపారు. అదే విధంగా ఆర్టీసి డిఎం అశోక్‌రాజు మాట్లాడుతూ...బస్‌పాస్‌లు అందించడమే కాకుండా బస్సులను సమయానుగుణంగా నడిపే భాద్యత కూడా తమదేనన్నారు. కార్యక్రమంలో విహెచ్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాళ్లజంగయ్య,ప్రధానోపాధ్యాయుడు కిషన్ పాల్గొన్నారు.

## విద్యార్థుల జీవితాలతో ప్రైవేటు యాజమాన్యాలు చెలగాటం

రంగారెడ్డి రోడ్డు రవాణా కమిషనర్‌కు ఎబివిపి వినతిపత్రం

**మొయినాబాద్ ఆగస్టు 18, ప్రభాతవార్త :**

ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నాయని ఎబివిపి శంషాబాద్ విభాగ్ కన్వినర్ శాపూరం శ్రీకాంత్ అన్నారు. విద్యార్థుల ప్రాణాలను పణంగా పెట్టి ఫిట్నెస్‌లోని వాహణాలను నడుపుతున్నారు. అలాంటి ఫిట్నెస్‌లేని వాహణాలను నడుపుతున్న విద్యాలయాలు, కళాశాలల యాజమాన్యాల పై చర్యలు తీసుకోని వెంటనే సీజ్‌చేయాలని ఎబి విపి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ మొయినా బాద్ మండలంలో ఇష్టారాజ్యంగ ప్రైయివేట్ కళశాల, పాఠశాలల యాజమ న్యాలు స్కూల్, కాలేజ్ బస్సులు రవాణా శాఖ, నిబందనలను తుంగలో తోక్కి ఇష్టారాజ్యంగ వ్యవహరిస్తుంటే అధికారులు మాత్రం చోద్యం చూస్తు న్నారన్నారు. గత నెలలో జెబిఐఈటి కళశాల బస్సు ద్విచక్రవాహణాన్ని ఢీ కోట్టడంతో నిండు జీవితం బలైందన్నారు. గురువారం టీటిల్ స్టార్ హైస్కూల్ బస్సు ప్రమాదవశాత్తు ఎల్కగూడ గ్రామపరిధిలో చెట్టును ఢీ కోటిందని అను భవం లేని డ్రైవర్లు, ఫిట్నెస్ లేని వాహనాల వల్లనే ఇలాంటి ప్రమాదాలు జరు గుతున్నాయన్నారు, పరిమితికి మించి విద్యార్థులను ఎక్కిస్తున్న చాలెంజెర్ పాఠశాల విద్యార్థులును బస్సుల్లో ఎక్కిస్తున్నారు, ఇతర పాఠశాలల బస్సు లను తనిఖి నిర్వహించి సీజ్ చేయాలని డిమాండ్ చేస్తు రంగారెడ్డి జిల్లా రోడ్డు రవాణా కమిషనర్ ప్రవీణ్‌రావును కలిసి వినతి అందజేశారు.కార్యక్రమంలో ఎబివిపి నాయకులు బోజ్జగణేష్, జోన్నాడ శ్రీకాంత్, కావాలి శ్రీకాంత్, గోల్ల శ్రీకాంత్, ఉదేయ్ తదితరులు పాల్గోన్నారు.



## అన్నోజిగూడలో వాలీబాల్ ఫ్రీడం టోర్నమెంట్ ప్రారంభం



అన్నోజిగూడలో ప్రారంభమైన వాలీబాల్ ఫ్రీడం టోర్నమెంటు ప్రారంభోత్సవం సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న చైర్మన్ బి. కొండల్ రెడ్డి

**ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 18, ప్రభాతవార్త:**

పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడలో గురువారం తెలంగాణ క్రీడా ప్రాంగణంలో భారత స్వతంత్ర వజ్రోత్సవాల్లో భాగంగా వాలీబాల్ ఫ్రీడం టోర్నమెంటును చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి ప్రారంబించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపోటములతో నిమిత్తం లేకుండా క్రీడల్లో రాణించేందుకు కృషి చేయాలని అన్నారు. వాలీబాల్ ఫ్రీడం టోర్నమెంటు ప్రారంభోత్సవ కార్యక్రమంలో చైర్మన్‌తో పాటు కమిషనర్ అగ్ర సురేశ్, కౌన్సిలర్లు మెట్టు బాల్‌రెడ్డి, చింతల రాజశేఖర్, సింగిరెడ్డి సాయిరెడ్డి, మేనేజర్ నర్సింహులు, నాయకులు నర్రీ కాశయ్య, సామల బుచ్చిరెడ్డి, బి. బుచ్చిరెడ్డి, బోయపల్లి రాజేశ్వర్ రెడ్డి, నల్లవెల్లి మురళి, గోవింద్ నాయక్, రాఘవేందర్, తిలక్ నాయక్, ఆడివిరెడ్డి, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

**అన్నోజిగూడలో ప్రారంభోత్సవానికి ముస్తాబైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన చైర్మన్**

మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడలో ప్రారంభోత్సవానికి ముస్తాబైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం మున్సిపల్ చైర్మన్ కొండల్ రెడ్డి, కమిషనర్ ఎ. సురేశ్‌తో కలిసి పరిశీలించారు. మున్సిపాల్టి ప్రజలకు ఆరోగ్య సదుపాయం కల్పించేందుకు బస్తీ దవాఖానను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మంత్రి మల్లారెడ్డి చేతుల మీదుగా శుక్రవారం రోజున ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభోత్సవం జరుగుతుందని తెలిపారు. ఆరోగ్యకేంద్రాన్ని సందర్శించిన వారిలో ఎఎన్ఎం. నాగమణి, వర్క్ ఇన్‌స్పెక్టర్ సురేందర్ పాల్గొన్నారు.

## ఉరెళ్ల గురుకుల బాలికల హాస్టల్ విద్యార్థినులకు అస్వస్థత

-వసతిగృహాన్ని సందర్శించిన యువజన కాంగ్రెస్ నాయకులు



ఉరెళ్లలోని గురుకుల వసతి గృహాను సందర్శించిన చేవెళ్ల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్

**చేవెళ్ల, ఆగస్టు 18, ప్రభాతవార్త :** ఉరెళ్ల గురుకుల బాలికల వసతి గృహం విద్యార్థినులు తీవ్ర అస్వస్థతకు గురైన పట్టించుకునే నాదుడు కరువయ్యారని చేవెళ్ల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్ అన్నారు. గురువారం ఉరెళ్లలోని గురుకుల వసతి గృహంలోని విద్యార్దులు జ్వరంతో బాదపడుతున్నరన్న విషయంను తెలుసుకుని తల్లిదండ్రులతో కలిసి సందర్శించారు. తీవ్ర జ్వరంతో బాదపడుతున్న విద్యార్దినులను ఆసుపత్రికి తరలించారు. గురుకుల పాఠశాలలో మొత్తం చెత్త చేదారంతో ఉందని, డైనింగ్ పూర్తిగా అపరిశుభ్రతగా ఉందని, దీంతో విద్యార్దినులకు జ్వరంతో బాదపడుతున్న ఎవరు కూడ పట్టించుకోకపోవడం విడ్డురంగా ఉందన్నారు. సుమారు 100మంది విద్యార్థినులకు జ్వరం వస్తే కనీసం అసుపత్రికి పంపించాల్సిన భాద్యతలేదా అని విమర్శించారు.గురుకుల పాఠశాల అద్యాపకులు పోంతనలేని సమాదానాలు చేప్తు విద్యార్దినుల జీవితాలో చలగాటమాడుతున్న వారిపై చర్యలు తీసుకోవాన్నారు.నాసిరం అన్నంను వండి పెట్టడం మూలంగా విద్యార్దినులు వాంతులు చేసుకుంటూన్నరని, అన్నంలో పురుగులు దర్శనమిస్తున్నాయని విద్యార్దినులు వాపోతూన్నారు. గురుకుల పాఠశాల నిర్వహకులపై చర్యలు తీసుకోవాలన్నారు.కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు బురాన్ సురేష్, సుశాంత్, దామరిగిద్ద నర్సింలు, శ్రీహరి, విద్యార్దిను తల్లిదండ్రులు పాల్గోన్నారు.

